www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక : 266 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 15 సోమవారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹3

Volume : 13 | Issue : 266 | Rangareddy | Editor : Yela.Purushotham | 15 Monday , December 2025 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## జగ్గారెడ్డి అసలు పార్టీ ఎందుకు మారాడు అనేది ఎవరికి తెలియదు

### నేను పార్టీ విడటానికి.. హరీష్ రావు కి సంబంధం లేదు.. కారణం కూడా కాదు

- హరీష్ రావు మీద కోపం మీద కానీ... వ్యతిరేకంగా కానీ పార్టీ మారలేదు
- హరీష్ రాజకీయం వేరు.. జగ్గారెడ్డి రాజకీయం వేరు
- కవిత ఇచ్చిన స్టేట్మెంట్ తప్పు..
- కవిత సోషల్ మీడియా టీం.. మళ్ళీ రిపీట్ చేయకండి
- టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గ రెడ్డి హెచ్చరిక



**హైదరాబాద్ డిసెంబర్ 14 (నగరనిజం న్యూస్ ):** జగ్గారెడ్డి అసలు పార్టీ ఎందుకు మారాడు అనేది ఎవరికి తెలియదు హరీష్ రావు మీద కోపం మీద కానీ... వ్యతిరేకంగా కానీ పార్టీ మారలేదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గ రెడ్డి స్పష్టం చేసారు.గాంధీ భవన్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూనేను పార్టీ విడటా నికి.. హరీష్ రావుకి సంబంధం లేదు.. కార ణం కూడా కాదు..హరీష్ రాజకీయం వేరు.. జగ్గారెడ్డి రాజకీయం వేరని, రాజకీయంగా ఎప్పుడైనా ఘర్షణ ఉంటది కవిత ఇచ్చిన స్టేట్మెంట్ తప్పు.. కవిత సోషల్ మీడియా టీం.. మళ్ళీ రిపీట్ చేయకండి అని జగ్గ రెడ్డి హెచ్చరించారు.కవిత.. కేసీఆర్ కూతురు కాబట్టి లీడర్ అయ్యింది.నేను వ్యక్తిగతంగా ఎదిగిన వాణ్ణిమీ పంచాయతీ లో మమ్మల్ని ఎం దుకు ఇరికిస్తున్నావుకాంగ్రెస్ లో చేరడానికి కారణం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ నా రాజకీయం నచ్చి నా మిత్రుడు కుసుమ కుమా ర్ తో కబురు పంపించారు. మున్సిపల్ ఎన్నికల్లో జగ్గారెడ్డి నీ తట్టుకోలేం అని మా జిల్లా నాయకులు వైఎస్ కి చెప్పారు . మున్సిపాలిటీ లు గెలుచుకోవడం కోసం అప్ప ట్లో ఎస్పి గా వ్యాస్ ను సంగారెడ్డి లో పోస్టింగ్ ఇచ్చారు . నన్ను హౌస్ అరెస్ట్ చేశారు..కోపం తోటి జనం బూత్ ల మీద పడ్డారు.. గెలిపిం చాం . అప్పుడు వైఎస్ఆర్ దగ్గరికి తీసుకెళ్లాడు జెట్టి కుసుమ . ఇష్టపూర్వకంగా పార్టీలోకి రా.. ఐఐటీ..ఫోర్ లైన్ హైవే ఇస్తా వచ్చేయ్ అని వైఎస్ఆర్ చెప్పారు . కానీ ఐఐటీ అంటే ఎప్పుడూ నాకు తెలియదు . హరీష్ రావు పై కోపంతో టిఆర్ఎస్ ను వదిలేయలేదు వైఎస్ ఆర్ ఐఐటీ.. ఫోర్ లైన్ హైవే ఇస్తా అన్నారని కాంగ్రెస్ లోకి వచ్చా ఐఐటీ కోసం 600 ఎకరాలు భూమి ఉందా అని వైఎస్ఆర్ వైఎస్ఆర్ అడిగారు . రైతులకు అడిగినంత పరిహారం ఇచ్చి భూములు తీసుకున్నాం . ఐఐటీ ఇస్తా దాని దగ్గర భూమి కొను అని కూడా చెప్పారు వైఎస్..కానీ భూమి వద్దు ఐఐటీ ఇవ్వండి అని చెప్పిన అప్పుడు ఐఐటీ.. కంది లో ప్రకటన చేశారు వైఎస్ఆర్ కెసిఆర్ కూతురికి అవగాహన లేదు.. ఆలోచన లేదు. ఎందుకు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారో తెలియదు నాకు కవితకు అప్పుడు రాజకీయా ల్లో ఆలు కూడా తెలియదు కదా.?. కేసీఆర్.. చంద్ర బాబు కూడా కాంగ్రెస్ నుండి బయట కు వెళ్లిన వాడే. కాంగ్రెస్ అనే సముద్రంలో కలిసిన నది లాంటి వాడే జిల్లాలో రాజకీయంగా హరీష్..జగ్గారెడ్డి మధ్య వార్ నడుస్తూనే ఉంటదినేను రాహుల్ గాంధీ సభ పెడితే హరీష్ రావు ను కేసీఆర్ పిలిచి తిట్టిండుఅందుకు నెక్స్ట్ ఎన్నికల్లో నన్ను హరీష్ ఒడగొట్టాలని చూశాడు నేను డైరెక్ట్ రాజకీ యం చేస్తాహరీష్ రావు వెనక నుండి పొడుస్తడు నేను డైరెక్ట్ రాజకీయం చేస్తాహరీష్ రావు వెనక నుండి పొడుస్తడు సీఎం అవుతా అని ఎవరైనా అంటే నాకు సిగ్గు అవుతుంది ఏం అనుకుంటున్నారో చిరాకు వస్తుంది అలాంటి మాటలు చూస్తుంటే. నేను కొంత డిస్టబ్ అయినా అందుకే ఎవరి ఫోటో లు వద్దు రాహుల్ గాంధీ ఫోటో ఒక్కటే పెట్టండి అని చెప్పిన.అన్నీ ఇప్పుడే చెప్పను.సమయం వచ్చినప్పుడు చెప్తా డిస్టబ్ లో ఐతే ఉన్నా..మే లో చెప్తాఎవరి వల్ల డిస్టబ్ అయ్యా అనేది చెప్తాపొలిటికల్ గా టెంప్ట్ కావద్దుకోపం లో ఆలోచనలు సచ్చిపోతాయిఆలోచించి నిర్ణయం తీసుకుంటావార్ ప్రకటిస్తే కొనసాగించాలిమే వరకు వ్యూహం లో ఉంటా నేను డిసైడ్ అయ్యాక వెనక్కి రాను.. ముందుకే వెళ్తాప్రచార కమిటీ చైర్మన్ పదవి మీద కూడా ఆసక్తి లేదు అప్పట్లో ఉండేహరీష్.. నేను పని పురుగులం అందుకే మేమే ఉమ్మడి జిల్లాలో రాజకీయాల్లో కనిపిస్తామన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- ఇండ్ల స్థలాల పై కొత్త విధానం తేవాలి
- టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా 3వ మహాసభ ఏకగ్రీవ తీర్మానం




హైదరాబాద్ డిసెంబర్ 14 (నగరనిజం న్యూస్ )బీ: జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఆడహాక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్, ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం మల్కాజ్గిరి నేరేడుమెట్ లోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్–మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘనంగా జరిగింది. టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుమ్మడి హరిప్రసాద్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ, జర్నలిస్టులు అందరిదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయం లో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం తేవాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. కేంద్రం వెంటనే 29 చట్టాల స్తానే కోడ్లను తేవడాన్నీ ఖండించారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాసిన బాధ్యత ఉందని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి సలీమ మాట్లాడారు. గత కార్యక్రమాల నివేదికను గుమ్మడి హరిప్రసాద్ ప్రవేశపెట్టారు. జిల్లా కో కన్వీనర్ పి మల్లేష్ జిల్లాలోని జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని, అక్రిడిటేషన్ కార్డులు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బానోతు రవి, పి మోహన్ రెడ్డి, కొండ స్వామి , జి రోజా రాణి తదితరులు చర్చలలో పాల్గొన్నారు.

### టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గం

టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా పి మల్లేశ్, ఉపాధ్యక్షులుగా జి రోజా రాణి, ఎం రామ్ బాబు, నరేంద్ర, కార్యదర్శిగా బానోతు రవి, సహాయ కార్యదర్శులుగా ఐ సత్యనారాయణ, సింగం రాజు, జె సుధాకర్, కోశాధికారిగా మధు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్, గుంటి సహదేవ్, పాండు, హుస్సేన్, రజనీకాంత్, మహేందర్, పి నరసింహమ్మ, ది అరుణ్ కుమార్, ఏ విష్ణు, సిహెచ్ నరసింహ, బాలకృష్ణ, శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ రెడ్డి, పి కిరణ్, బి చైతన్య రెడ్డి ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా వినోద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గుమ్మడి హరిప్రసాద్, బాలు, ఎస్ రాజేంద్ర ఎన్నికయ్యారు.

## ప్రజల హృదయాలను గెలిచిన గడ్డం శేఖర్ యాదవ్






- డీసీసీ చల్లా నరసింహారెడ్డి
- నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ను అభినందించిన డీసీసీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 14 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా అంకితభావంతో పనిచేస్తున్న గడ్డం శేఖర్ యాదవ్ ఇప్పుడు నర్కూడ ప్రజల హృదయాలను గెలిచి సర్పంచ్ గా ఎన్నికయ్యారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ప్రశంసించారు. సర్పంచ్ గా ఎన్నికైన గడ్డం శేఖర్ యాదవ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని చల్లా నరసింహారెడ్డి తో పాటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామపంచాయతీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ సర్పంచ్ గా ఎన్నికయ్యారు. దాదాపు 1400 ఓట్ల పైచిలుకు మెజార్టీతో ఘన విజయం సాధించిన గడ్డం శేఖర్ యాదవ్ ను ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి తో పాటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కార్యకర్తలు ఎంతగానో కృషి చేశారని ఈ సందర్భంగా నరసింహారెడ్డి తో పాటు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రశంసించారు. శేఖర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడిగా పార్టీని బలోపేతం చేయడానికి అహోరాత్రులు శ్రమించారని వారు ప్రశంసించారు. ఈ నేపథ్యంలోనే గ్రామపంచాయతీ ఎన్నికల్లో నర్కూడ గ్రామ ప్రజలు ఎంతో విశ్వాసముంచి శేఖర్ యాదవ్ ను భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించారని చల్లా నరసింహారెడ్డి తో పాటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అభినందించారు. ఈ నేపథ్యంలో ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని వారు శేఖర్ యాదవ్ కు సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం దక్కుతుందని, ఇందుకు గడ్డం శేఖర్ యాదవ్ ఒక చక్కని ఉదాహరణ అని నరసింహారెడ్డి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న ఎంపిటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో సైతం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని నరసింహారెడ్డి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ నేతలు ప్రవీణ్ యాదవ్, శ్రీనాథ్ యాదవ్, గడ్డం మల్లేష్ యాదవ్, కృష్ణ ముదిరాజ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత శ్రీనాథ్ యాదవ్ జన్మదిన వేడుకలు





- శ్రీనాథ్ యాదవ్ స్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేషన్ చైర్మన్లు చల్లా నరసింహారెడ్డి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 14 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలానికి చెందిన కాంగ్రెస్ నేత శ్రీనాథ్ యాదవ్ స్వామి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీనాథ్ యాదవ్ జన్మదిన వేడుకల్లో కార్పొరేషన్ చైర్మన్లు చల్లా నరసింహారెడ్డి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొని శ్రీనాథ్ యాదవ్ ను అభినందించారు. ఈ మేరకు శ్రీనాథ్ యాదవ్ కు వారు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో శ్రీనాథ్ యాదవ్ స్వామి నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా చల్ల నరసింహారెడ్డి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు నర్కూడ సర్పంచ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్లు చల్లా నరసింహారెడ్డి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ను కాంగ్రెస్ నేత శ్రీనాథ్ యాదవ్ స్వామి శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండి భాగ్యలక్ష్మి శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ నేతలు ప్రవీణ్ యాదవ్, గడ్డం మల్లేష్ యాదవ్, కృష్ణ ముదిరాజ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న చేగూర్ అయ్యప్ప భక్తులు



**షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు యాదాద్రి శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ యాత్రలో రియల్ ఎస్టేట్ వ్యాపారి స్వరత్వం రెడ్డి, వి. శ్రీనివాస్ చారి, వార్డు నెంబర్ పబ్బే శేఖర్, బంటా రం శ్రీకాంత్ గౌడ్, డ్రైవర్ శ్రీకాంత్, ఎర్రోళ్ల నరసింహతో పాటు పలువురు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. దర్శనానంతరం స్వామి ఆశీస్సులు పొందిన భక్తులు ఆధ్యాత్మిక సంతృప్తిని వ్యక్తం చేశారు.

## వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్‌కు ఘన సన్మానించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్‌గా గొర్లపల్లి అశోక్ ఎన్నికైన సందర్భ ంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామా భివృద్ధికి సర్పంచ్‌గా అశోక్ నిబద్ధతతో పనిచే యాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండాలని అంజయ్య యాదవ్ సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## వార్డు సభ్యుడు జటావత్ లక్ష్మణ్‌కు ఘన సన్మానించిన కౌన్సిలర్ పాత్లవత్ సోమ్లా నాయక్



**షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :** కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్ పాత్లావత్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో నందిగామ మండల పరిధిలోని చాకలి దాని గుట్ట తాండకు చెందిన వార్డు సభ్యుడు జటావత్ లక్ష్మణ్‌ను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్లావత్ ఫ్యామిలీ బ్రదర్స్ పాల్గొని లక్ష్మణ్‌కు అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్




**షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు భారీ ఎత్తున విజయవాడలోని కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ యాత్రలో యువకులతో పాటు గ్రామ పెద్దలు కూడా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక భావన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ దర్శన కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగడంపై పాల్గొన్న వారు ఆనందం వ్యక్తం చేశారు.

## పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్, వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి



**షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :** షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్‌తో పాటు వార్డు సభ్యులు షేక్ అర్బాస్ తదితరులకు ఘన సన్మానం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శంషాబాద్‌ను చార్మినార్ జోన్ లో విలీనం చేస్తే ఫోరు తప్పదు





- **జేఏసీ నేతల హెచ్చరిక**
- **రాజేంద్రనగర్ జోన్ లేదా శేరిలింగంపల్లి లో కలపాలని డిమాండ్**
- **శంషాబాద్ ను 5 వార్డులుగా విభజించాలని జేఏసీ నేతల డిమాండ్**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 14 (నగరనిజం ప్రతినిధి):** శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో విలీనం చేయాలని ప్రభుత్వ ప్రతిపాదన పట్ల జేఏసీ నేతలు ఆగ్ర హం వ్యక్తం చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్‌లో విలీనం చేయాలని ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని... లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని జేఏసీ నేతలు హెచ్చరించారు. మరోవైపు శంషాబాద్ లో కనీసం 5 వార్డులు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేర కు మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కు వినతి పత్రం అందజేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ చార్మినార్ జోన్




లో విలీనం చేస్తున్నట్లుగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎలైట్ హెూటల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు అధ్యక్షతన జేఏసీ సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతల పలు విద్యార్థి సంఘాల నేతలు హాజర య్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన జేఏసీ నేతలు కొనమొల్ల శ్రీనివాస్, మడుపతి పరమేశ్వరి నరేందర్, బుచ్చిరెడ్డి (మాజీ కౌన్సిలర్), పెంటయ్య అలియాస్ రాజకుమార్, చిన్న గండు రాజేందర్ తదితర నేతలు..... శంషాబాద్ మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడంతో పాటు చార్మినార్ జోన్ లో కలపాలనే ప్రభుత్వ నిర్ణయం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ఆనాలోచిత నిర్ణయం వల్ల గ్రామీణ ప్రాంతానికి చెందిన శంషాబాద్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని వాపోయారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లో నివసించే జనం, గ్రామీణ ప్రాంతానికి చెందిన శంషాబాద్ ప్రజలకు ఒకే విధమైన టాక్సులు చెల్లించాల్సి ఉంటుందని ఆందో ళన వ్యక్తం చేశారు. జీవో 111 నిబంధనల కారణంగా శంషాబాద్ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని జేఏసీ నేతలు వాపోయారు. ఈ తరుణంలో ఉన్నఫలంగా శంషాబాద్ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని వారు వాపోయారు. దీనికి తోడు 25 వార్డులు ఉన్న శంషాబాద్ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడం ద్వారా కేవలం 2 వార్డులను ఏర్పాటు చేయడం దారుణ మని వారు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీని ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తే కనీసం 5 వార్డులను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోవైపు శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో విలీనం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం పట్ల జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శంషాబాద్ పేరుతో సపరేట్ జోన్ ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో రాజేంద్రనగర్ లేదా శేరిలింగంపల్లి జోన్ లో శంషాబాద్ మున్సిపాలిటీని కలపాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో విలీనం చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని జేఏసీ నేతలు తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని జేఏసీ నేతలు ప్రకటించారు.

### కమీషనర్ సుమన్ రావుకు వినతి పత్రం అందజేత

శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో విలీనం చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు కు బీఆర్ఎస్ నేతల బృందం వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ప్రభాకర్, కృష్ణ, అశోక్, మురళి గౌడ్, భాస్కర్, పరంధాములు, అర్జున్, వెంకట్ రెడ్డి, రాచమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన సర్పంచ్ బుగ్గ సాలయ్య ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :** షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ంలో నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రా మంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బుగ్గ సాలయను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుగ్గ అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుగ్గ నరసింహ, వార్డు సభ్యులు బుగ్గ భాస్కర్, బుగ్గ ప్రభాకర్, నాయకులు బుగ్గ కుమార్, బుగ్గ శేఖర్, బుగ్గ జంగయ్య, బుగ్గ అంజయ్య, గుల్ల రామచంద్రి, గుల్ల సుదర్శన్ తదితరులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## బుగ్గోనీగూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్యకు ఘన సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుగ్గ శ్రావణ్



**షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గూడ గ్రామంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ బుగ్గ సాలయ్య, ఉప సర్పంచ్ బుగ్గ అనిల్‌లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుగ్గ శ్రావణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సర్పంచ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

- **ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోండి**
- **“కత్తెర” గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించండి**
- **పులిమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎంబడి రమేష్**



**మహేశ్వరం డిసెంబర్ 14 , ( నగరనిజం ) :** తొలిసా రిగా ప్రజాసేవకు అంకితమ వుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని పులిమా మిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎంబడి రమేష్ గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమ స్యలు తీరుస్థానని హామీ ఇచ్చారు. ఆది వారం కందుకూరు మండలం పులి మామి డి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంబడి రమేష్ గ్రామంలో ఇంటి ంటా ప్రచారం నిర్వహిం చారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భ ంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ సర్పం చ్ అభ్యర్థిగా ప్రజల ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తా నని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తు న్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరం తరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడ ంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. బాధ్యతగా ఉండి గ్రామ సమస్య లను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేం దుకు కృషి చేస్తా నని. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానన్నారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానని గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అంది స్తానని పేర్కొన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకుడిని సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యే కంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమా నికి కృషి చేస్తానన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశా లను మోడల్ స్కూల్ గా అభివృద్ధి చేసి, గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాల ను అందేలా కృషి చేస్తానని అన్నారు. వర్షాకాలంలో విద్యుత్ అంతరాయం కలగకుం డా చూస్తానన్నారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వది ంచి. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్ల ను ఆయన అభ్యర్థించారు. ఎన్నికల ప్రచా రంలో గ్రామస్థులు, పాల్గొన్నారు.

నగరనిజం

15 సోమవారం, డిసెంబర్ 2025

# ఆశతో కాదు.. ఆశయంతో మీ ముందుకు వస్తున్న.. ఆశీర్వదించండి

- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి
- అభివృద్ధే ధ్యేయం, ప్రజాసేవే మా లక్ష్యం
- అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అండగా ఉంటా
- అవకాశవాదుల ప్రోలోభాలకు ఓటర్లు లొంగొద్దు
- ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి
- నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తా
- ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి
- తాళ్ళపల్లిగూడ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ముత్యాల శివకృష్ణ
- గ్రామంలో మద్దతు ధారులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం





**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 ( నగరనిజం ) :** తొలిసారిగా ప్రజాసేవకు అంకితమవుదామనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని, ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని తాళ్ళపల్లిగూడ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ముత్యాల శివకృష్ణ గ్రామ ప్రజలను కోరారు. ఎన్నికల్లో తనను సర్పంచ్ గా గెలిపిస్తే ప్రజల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మంచాల మండలం తాళ్ళపల్లిగూడ గ్రామంలో పెద్దలు, యువకులు, మహిళలు బలపరిచిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ముత్యాల శివకృష్ణ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని తాళ్ళపల్లిగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముంగిటకు వస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మొదటిసారిగా ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, గ్రామస్థుల మద్దతుతో కూడగట్టుకొని ప్రజల సహకారంతో నామినేషన్ వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సైనికుడిలా సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసి, ప్రతి సంక్రాంతికి క్రీడోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు సాయ,శక్తులా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో యువతకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు. యువతకు అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. గ్రామ ప్రజలకు చేదోడు,వాదోడుగా ఉండి సేవలను అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు. గ్రామం కోసం, గ్రామాభివృద్ధి కోసం శ్రమించే నాయకుడిగా సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామంలో ప్రత్యేకంగా వాడవాడలా, గల్లిగల్లిలో కనీస వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామానికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజాప్రతినిదుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. కావున గ్రామ ప్రజలంతా ఆశీర్వదించి ఓటు ద్వారా మద్దతు తెలిపి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు. నిండూ మనస్సుతో, చల్లని దీవెనలతో ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో నాయకులు, యువకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మాకు ఘన సన్మానం చేసిన చేగుర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుగ్గుడం రవి, గారెల జంగయ్య

షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) : నందిగాం మండల పరిధిలోని చేగుర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుగ్గుడం రవి ఆధ్వర్యంలో నూతనంగా గెలిచిన బండోనిగూడ గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూలమాలలు, శాలువలతో సర్పంచ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో గారెల జంగయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గారెల గోపాలు, నూతనంగా ఎన్నుకోబడ్డ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మమత హాస్పిటల్ రహదారిపై గుర్తు తెలియని వాహనం



**మహేశ్వరం, డిసెంబర్ 14, (నగరనిజం) :** మహేశ్వరం మండల కేంద్రంలోని మమత హాస్పిటల్ రహదారిపై గత పది రోజులుగా గుర్తు తెలియని టూ వీలర్ వాహనం ,(టిఎస్06,ఈఎ 6542) దుమ్ము దులితో నిలిచివుండటం స్థానికుల్లో ఆందోళనకు కారణమవుతోంది. ప్రధాన రహదారిపై ఎటువంటి యజమాని సమాచారం లేకుండా వాహనం ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుర్తుతెలియని వాహనంపై 10కి పైగా ట్రాఫిక్ చాలన్లు ఉన్నాయి. వాహనాన్ని ఎవరైనా కావాలనే పెట్టి వెళ్లారా లేకుంటే ఎవరైనా దొంగలు వదిలిపెట్టి వెళ్లారా అనేది స్థానికుల్లో చర్చ మొదలైంది సంబంధిత అధికారుల స్పందించి అక్కడి నుండి వెంటనే వాహనాన్ని తొలగించాలని స్థానిక ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

- మూడవ విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14 నగర నిజం:** మూడవ విడత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎన్నికల సిబ్బందికి సూచించిన జిల్లా కలెక్టర్.ఆదివారము వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మూడవ విడత ఎన్నికలకు సంబంధించి మూడవ ర్యాండమైజేషన్ ద్వార పోలింగ్ సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష గార్ల సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు.మూడవ విడత 5 మండలాలకు సంబందించి 157 గ్రామా పంచాయతీలకు గాను 17 గ్రామా పంచాయతీలు ఏకగ్రీవం కాగ , మిగతా 140 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించబడతాయని,, వార్డ్స్ 1340 లకు గాను 138 వార్డ్స్ ఏకగ్రీవం అయ్యాయని, 1202 వార్డ్స్ కు ఎన్నికలు నిర్వహించబడతాయని తెలిపారు.ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు 1470, ఓ.పీ.ఓ లు 1726 , టూ మెంబర్ టీం 988, త్రి మెంబర్ టీం 214, లను మొత్తం 1202 సిబ్బంది ని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్, డీపీఓ జయసుధ, నోడల్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 2వ విడత పంచాయితీ ఎన్నికలు





- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14 నగర నిజం :** వికారాబాద్ జిల్లాలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం జిల్లాలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను జనరల్ అబ్బర్వర్ షేక్ యాస్మిన్ బాష, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ ల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025లో భాగంగా 2వ విడతలో జిల్లాలోని బంట్వారం, మోమిన్ పేట్, మార్పల్లి, వికారాబాద్, ధరూర్, కోట్ పల్లి, నవాబ్ పేట్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భవానీనగర్‌లో రోడ్డు పనులపై ఆగ్రహం

- కబ్జాదారులపై చర్యలు కోరిన ఆకుల సతీష్ టీం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 14 (నగర్ నిజాం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ సుభాష్‌నగర్ 130వ డివిజన్ పరిధిలో భవానీనగర్ ప్రాంతంలో రోడ్డు పనులు ఆలస్యం కావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తవ్విన రోడ్లను తిరిగి వేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఆకుల సతీష్ టీం నేతృత్వంలో ప్రజలు కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నరసింహను ప్రశ్నించారు.ఈ సందర్భంగా డీసీ నరసింహ మాట్లాడుతూ, రోడ్డు పనులు ఇప్పటికే శాంక్షన్‌లో ఉన్నప్పటికీ ఒక వ్యక్తి రోడ్డును అక్రమంగా కబ్జా చేసుకోవడం వల్ల పనులు నిలిచిపోయాయని వివరించారు.స్థానికులు ఆ వ్యక్తి డాక్యుమెంట్లను పరిశీలించి, లేఅవుట్ ప్రకారం రోడ్డు కబ్జాపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డు కబ్జాపై చర్యలు తీసుకోని పక్షంలో హైడ్రా కమిషన్‌కి ఫిర్యాదు చేస్తామని ఆకుల సతీష్ టీం స్పష్టం చేసింది. రోడ్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు.అదే సమయంలో, సమస్య లేని ప్రాంతాల్లో కనీసం 80 మీటర్ల వరకు రోడ్డు మరియు డ్రైనేజీ పనులు తక్షణమే ప్రారంభించాలని డీసీ నరసింహకు ఫోన్ ద్వారా కోరారు. రోడ్డు వేయకుండా ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితులు తలెత్తితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దీనిపై స్పందించిన డీసీ నరసింహ, పనులు త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, రవి వర్మ, పులి బలరాం, వేముల రమేష్, హనుమాన్ జీ, కంది శ్రీరాములు, భీమ్ రాజు, దేవర రమేష్, చందు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం



# విజయోత్సవ ర్యాలీలు నిషేధం

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14 నగర నిజం :** వికారాబాద్ జిల్లాలో రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ గ్రామాలైన ఏక్‌మామిడి, అర్కతల, చిట్టిగిద్ద గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పేస్-2 ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజేలు, ఇతర వేడుకలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నంతకాలం ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని, నిబంధనలను అతిక్రమించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలు, నాయకులు మరియు అభ్యర్థులు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## నర్సప్పగూడ ఉప సర్పంచ్ అప్పల సిద్దయ్య , వార్డు సభ్యులకు ఘన సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి





**షాద్ నగర్, 14 డిసెంబర్ (నగర నిజం) :** నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్య, వార్డు సభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం నర్సప్పగూడ గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ గోవిందు కవిత కన్నప్ప సహకారంతో నిర్వహించబడింది. గ్రామాభివృద్ధికి కలిసి పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సూచించారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన చిన్ననాటి స్నేహితులు

- స్నేహితులను ఘనంగా సన్మానించిన

**జర్నలిస్ట్ మన్నె మధు కిరణ్**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 14 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ, చౌదరి గూడ గ్రామాలకు సర్పంచ్, ఉప సర్పంచ్ గా ఎన్నికైన నేతలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. చిన్ననాటి స్నేహితులు రాజకీయాల్లో రాణిస్తుండడం పట్ల సీనియర్ జర్నలిస్టు మన్నె మధు కిరణ్ ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల తొలి విడతగా జరిగిన శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామపంచాయతీకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా చౌదరి గూడ గ్రామపంచాయతీకి ప్రేమ్ రాజ్ ఉప సర్పంచ్ గా ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఇటు సర్పంచ్ గా ఎన్నికైన గడ్డం శేఖర్ యాదవ్, అటు ఉపసర్పంచ్ గా ఎన్నికైన ప్రేమ్ రాజ్ ఇద్దరు కూడా చిన్ననాటి స్నేహితులు కావడంతో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే సభ్యుడు మన్నె మధు కిరణ్ హర్షం వ్యక్తం





చేశారు. ఈ మేరకు ఆదివారం నాడు నర్కూడ లోని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ నివాసానికి వెళ్లిన మన్నె మధు కిరణ్ ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. చిన్ననాటి స్నేహితులైన గడ్డం శేఖర్ యాదవ్ ఇప్పటికే శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతుండడం, తాజాగా నర్కూడ గ్రామపంచాయతీకి సర్పంచ్ గా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. మరోవైపు మరో స్నేహితుడైన ప్రేమ్ రాజ్ చౌదరిగూడ గ్రామపంచాయతీకి ఉపసర్పంచ్ గా ఎన్నికైన నేపథ్యంలో ఆయనకు కూడా శాలువా కప్పి పుష్పగుచ్ఛ అందించి ఘనంగా సన్మానించారు. స్నేహితులు రాజకీయాల్లో రాణిస్తూ సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులకు ఎంపిక కావడం పట్ల మధు కిరణ్ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన మదనపల్లి పాత తండా సర్పంచ్



- కొడిగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ వాంకడావత్ నీలం మోహన్ నాయక్, వార్డు సభ్యులు
- సర్పంచ్, వార్డు సభ్యులను

**అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,డిసెంబర్ 14 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మదనపల్లి పాత తాండాకు నూతన సర్పంచ్ గా ఎన్నికైన వాంకడావత్ నీలం మోహన్ నాయక్ తో పాటు ఉపసర్పంచ్, పలువురు వార్డు సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల తొలి విడతగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో శంషాబాద్ మండలంలోని మదనపల్లి పాత తండా గ్రామపంచాయతీకి నీలం మోహన్ నాయక్ సర్పంచ్ గా ఎన్నికయ్యారు. అదేవిధంగా లాలూ సింగ్ ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు కాంగ్రెస్ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి సారథ్యంలో సర్పంచ్ నీలం మోహన్ నాయక్, ఉప సర్పంచ్ లాలూ సింగ్ తదితర వార్డు సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు చెప్పారు. మరోవైపు పంచాయతీ పోరులో కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ గా ఎన్నికైన నీలం మోహన్ నాయక్, ఉప సర్పంచ్ లాలు సింగ్ తో పాటు వార్డు సభ్యులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు. ఈ మేరకు వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి,శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్ తదితర నేతలు, కార్యకర్తలతో పాటు తండావాసులు పాల్గొన్నారు.



# గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ వద్ద పేదలకు అన్నదానం





**హైదరాబాద్ డిసెంబర్ 14 (నగరనిజం న్యూస్ )**హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, పిల్లర్ మాత ఫౌండేషన్, పోస్టినా ఫౌండేషన్ సంయుక్త ఆద్వర్యం లో సెమీ క్రిస్మస్ సందర్భంగా గాంధీ హాస్పిటల్ సికింద్రాబాద్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి, పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి. జగదీష్ కుమార్ సిహెచ్ . కళ. జోశ్విన్, లతా బాయ్, కవిత, ఆనంద మురళి, లావణ్య, రాణి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. స్పాన్సర్ కళ , వినయ్ మని సూర్య పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కాకుమాను లూర్దు జ్యోతి తెలిపారు.

# ' గౌను ' గుర్తుకు ఓటు వేసి... ఆశీర్వదించండి

- 10వ వార్డును ఆదర్శంగా ప్రగతి పథంలో నడిపిస్తా
- గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించడమే తమ లక్ష్యం
- నక్కర్త మేడిపల్లి 10వ వార్డు మెంబర్

**అభ్యర్థి కలకొండ పద్మ - బీరప్ప**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 ( నగరనిజం ) :** గౌను గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే... గ్రామాన్ని, 10వ వార్డును ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని నక్కర్థ మేడిపల్లి గ్రామ 10వ వార్డు మెంబర్ అభ్యర్థి కలకొండ పద్మ - బీరప్ప అన్నారు. యాచారం మండలం నక్కర్త మేడిపల్లి గ్రామంలో ప్రజల మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో 10వ వార్డు మెంబర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తనను ఆశీర్వదించి.. గెలిపిస్తే 10వ వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, త్రాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. వార్డులో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో ముందుకు పోతానన్నారు. 10వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తానని తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామంలో 10వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయ,శక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు ప్రజలకు చేదోడు, వాదోడుగా ఉంటూ సేవలందిస్థానని అన్నారు. నిష్పక్షపాతంగా నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాన్ని, వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కావున మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకు వేసి తనను వార్డు మెంబర్ గా గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. నిస్వార్థంగా గ్రామ ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కావున మీ అమూల్యమైన ఓటు గౌను గుర్తుకు ఓటు వేసి తమను ఆశీర్వదించాలని కోరారు. నిండూ మనస్సుతో, చల్లని దీవెనలతో ఆదరించి గెలిపించాలని వార్డు ఓటర్లను వారు కోరారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- నిస్వార్థంగా గ్రామ ప్రజలకు సేవలందించడమే తమ లక్ష్యం
- కాగజ్ ఘాట్ కాంగ్రెస్ సర్పంచ్

**అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహా రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 14 ( నగరనిజం ) :** సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండని, అభివృద్ధి చేసి చూపిస్తానని కాగజ్ ఘాట్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహ రెడ్డి అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. ఆదివారం మంచాల మండల పరిధిలోని కాగజ్ ఘాట్ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా - నర్సింహ రెడ్డి నాయకులు, మద్దతు దారులతో కలిసి కత్తెర గుర్తుకు ఓటు... ప్రగతికి చోటు అంటూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ సమస్యలు, ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు అందిస్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నిధులు విడుదల చేసి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గల్లిగల్లీలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకి చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారూ. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. కావున ఓటర్లంతా మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిండు మనస్సుతో, చల్లని దీవెనలతో ఆదరించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామస్థులు, సీపీఎం నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE